208) కన్నడగౌళ

ప॥ సకలమైనవారికి సహజ మిది । అకటా యెట్టు గల్పించి ఆడించేవు దేవుడా ॥

చ॥ తనియ కొరులచక్కదనమే చూచుగాని । తనభావము తనకు దలపు గాదు ।
చొనిపి యౌవ్వనపుసుద్దులే చెప్పుగాని । పొనిగి తనవయసు పోవుట దెలియదు ॥

చ॥ దారుపాషాణబుద్ధులు దైవముపై బెట్టుగాని । యీరీతినే తనదేహ మెంచుకొనడు ।
వూరిలోని మాటలెల్లా వుగ్గడించబోవుగాని । కారణపుతనజన్మకథలు దడవడు ॥

చ॥ వేడుకతో విశ్లేపాలు వెదుకగోరుగాని । ఆడనే ఆత్మనిక్షేప మది వొల్లడు ।
వీడక శ్రీవేంకటేశ వెలయ నీదాసులకు । తోడదోడ దెలుపుచు తోడయి రక్షింతువు ॥